గొర్రెలను కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

లారీ ప్రమాదంలో గొర్రెలను కోల్పోయిన గొర్ల కాపరుల కుటుంబాలను ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపక దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కిల్లె గోపాల్ సీఐటీయూ జిల్లా నాయకులు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గొర్రెల స్థలాన్ని అక్కడ పడి ఉన్న జీవాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకద్ర మండలం పెద్ద గోప్లాపూర్ గ్రామ శివారులో సాయంత్రం రోడ్డుపై వెళ్తున్న గొర్రెలపై పై వేగంగా వచ్చిన లారీ దూసుకుపోవడంతో 40 జీవాలు చనిపో యినట్లు వారు వెల్లడించారు. 30 పైగా తీవ్ర గాయాలు అయిన గొర్రెలను కుక్కలు లాక్కుపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 100 గొర్రెలకు పైగా చనిపోయినట్లు గొర్ల కాపరదారుడు పోలప్ప చెప్పినట్లు వారు వెల్లడించారు.అధికారులు తక్షణమే చనిపోయిన గోర్లకు ఇన్సూరెన్స్ కల్పించాలని, గొర్ల కాపరి దారులకు ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

జడ్చర్ల మార్కెట్ అభివృద్ధి కోసం కృషి చేయండి

- జడ్చర్ల మార్కెట్ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి

నవతెలంగాణ మిడ్జిల్



జడ్చర్ల మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. శుక్రవారం బాలానగర్ మండలంలోని పెద్దాయిపల్లి లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ పాఠశాల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసి ఘనంగా శాలువా పూలమాలతో డైరెక్టర్లతో కలిసి సన్మానించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం కూడా కృషి చేస్తారని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

నవతెలంగాణ మిడ్జిల్



అనుమతులు లేకుండా మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోని దుందుభి వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో శుక్రవారం తెల్లవారు జామున ఇసుక ట్రాక్టర్ను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ప్రభుత్వ నుండి ప్రభుత్వం నుండి అను మతి లేకుండా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చెప్పారు. ఇసుక ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసినట్లు అని తెలిపారు.

పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ- మిడ్జిల్

ప్రజలందరూ అన్ని పండుగలను సోదర భావంతో కుల మతాలకు అతీతంగా శాంతియుత వాతావరణంలో జరుపు కోవాలని మాజీ ఎంపీపీ సుదర్శన్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ఈదమ్మ ఆలయంలో మాజీ సర్పంచ్ రాధిక వెంక రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో దుర్గ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి హైమావతి బాల్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రెడ్డి ,జగన్ గౌడ్ ,రవీందర్, గోపాల్, దానయ్య, ఈవిధ గ్రామాల చెందిన మాజీ సర్పంచులు ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రఫీ షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



యువతకు, ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డి జానకి, ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతల , సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొందిన అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 జరుగు పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ సంబంధిత అంశం మీద ఫోటో గ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువత ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముం దు కు రావాలని ఆమె తెలిపారు..పోలీసుల త్యాగాలు,విధుల్లో కనబరుస్తున్న తెగువ , మూఢ నమ్మకాలు , సామాజిక రుగ్మతలు ,.అత్యవసర సమయంలో పోలీసుల స్పందన. .ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ,సైబర్ నేరాలు నివారణ .ఈవ్ టీజింగ్- టీమ్స్., మత్తు పదార్థాలు వాడకం వల్ల అనర్థాలు అంశాలపై తీసిన (3) ఫోటోలు , తక్కువ వీడియో (3 నిమిషాలు) షార్ట్ ఫిలిమ్స్ తీసి ఈ నెల 20-10-2024 సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో , డి ఎస్ పి మహబూబ్ నగర్ కార్యాలయంలో అందించాలని తెలిపారు.

ఘనంగా బంగారు మైసమ్మ బోనాలు

నవతెలంగాణ నవాబ్ పేట..

ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాల్లో భాగంగా కొల్లూరు గ్రామము సత్రోనిపల్లి తండాలో గల బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల పండుగకు ఒక ప్రత్యేకత ఉంది.శుక్రవారం సత్రోనీపల్లి తండాలో ప్రజలు భక్తి శ్రద్ధలతో బంగారు మైసమ్మ అమ్మవారి బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. రైతులు ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లతో పూర్వము నుండి ఆనవాయితీగా వస్తున్న ఆచారం ప్రకారూ పండుగే జరుపుకుంటారు అని మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన బోనాలను దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి మొక్కులు చెల్లించుకుంటారని వారు తెలిపారు.ఈ మూడు రోజుల పండుగ కులమత రహితంగా అందరూ కలిసిమెలిసి నిర్వహిస్తారని తెలిపారు. మూడురోజుల పాటు జరిగే బోనాల పండుగ ఉత్సవాలలో పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటే అమ్మవారికి కోరిన కోరికలు తీరుతాయని భక్తుల నమ్మకం అని అన్నారు. కొల్లూరు గ్రామం చుట్టుపక్కల ఉన్న పది గిరిజన తండాల ప్రజలు మొక్కులు చెల్లించుకుంటారు, ఈ బోనాల కార్యక్రమములో మాజీ సర్పంచ్ మంచికంటి సౌజన్యరఘు గుప్త, నర్సింహ చారి, రాజు,నాయకులు ఎదుట్ల సుధీర్ రెడ్డి, తులసిరాం నాయక్, ఏదుట్ల రామ్మోహన్ రెడ్డి,మేటి శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, సేవ్య నాయక్, రఘు గౌడ్, వాసు యాదవ్, మహమ్మద్ ఖాజా ,జెట్టిగారి కృష్ణయ్య గౌడ్,కంటి కృష్ణయ్య యాదవ్,మాన్య నాయక్, కృష్ణ గౌడ్,,మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ముడా చైర్మన్ గా లక్ష్మణ్ యాదవ్ యామకం



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ గా లక్ష్మణ్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. లక్ష్మణ్ యాదవ్ విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించారు. గతంలో ఎన్ఎస్‌యుఐ విభాగంలో రాష్ట్ర స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పదవులు నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ కార్య దర్శిగా పనిచేశారు. మూడు సార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా వ్యవహ రించారు. ప్రస్తుతం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా ఉన్నారు. లక్ష్మణ్ యాదవ్ ముడా చైర్మన్‌గా నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శనివారం | అక్టోబర్ 12, 2024 | www.navatelangana.com

దేశ సంపదను బడా బాబులకు అప్పజెప్తొంది బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్

నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

దేశ సంపదను బడా బాబులకు బీజేపీ అప్పజెప్తొందని,ఆర్థికదోపిడి ,సామాజిక దౌర్జన్యాలను సమరశీలంగా ఎదురుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి సాగర్,రాష్ట్ర నేత భూపాల్ అన్నారు శుక్రవారం దామరగిద్ద మండల పరిధిలో క్యాతన్ పల్లిలో గ్రామంలో జరుగుతున్న మండలం 7వ మహాసభలలో వారు ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ దేశ ఐక్యతకు ముప్పుగా మారుతోందన్నారు..దేశ సంపదను బడా బాబులకు అప్పజెప్తొందని విమర్శించారు.భరత దేశం లౌకికత్వముకు గొడ్డలి పెట్టుగా బీజేపీ మారుతున్నదన్నారు.అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యంగమును మార్చాలని చూస్తున్నదన్నారు.సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు ఆర్ వెంకట్రాములు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ జీ వెంకట్రామిరెడ్డి మట్లాడారు. మహాసభలకు అంజిలయ్య గౌడ్ అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు గోపాల్, బాల్ రాం, పుంజనూర్ ఆంజనేయులు పాల్గొన్నారు .అంతకు ముందు మహాసభల ప్రారంభం సూచికంగా జిల్లా సీనియర్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ అరుణపతాకావిష్కరణ చేసారు.ప్రజానాట్య మండలి కళాకారులు హన్మంతు,లాలు శ్రమజీవుల పాటలు ఆలపించారు

వేతన.. వేతలు

సంతోషంగా జరుపుకోవాల్సిన పండగ పూట పస్తులు ఉండే పరిస్థితులు నెలకొన్నాయి. మొదటి తారీకున జీతం రాకుంటే హైరాన పడుతారు. నెలల తరబడి వేతనాలు లేకుండా పనిచేసే చిరుద్యోగుల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జిల్లా మొత్తం పండగ వాతావరణంలో ఉంటే చిరుద్యోగులలో మాత్రం నిరాష నిరుత్సాహం నెలకొన్నది. పంచాయతీ కార్మికులకు మూడు నెలలు, అతిథి అధ్యాపకులకు ఐదు నెలలుగా వేతనాలు పెండింగులో ఉన్నాయి.దసరా పండగను అత్యంత వైబోవోపేతంగా జరుపుకోవాలని ఒక పక్క నాయకులు చెబుతూ.. మరోపక్క వేతనాలు ఇవ్వకపోవడం ఏమిటిని చిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా పండగల సందర్బంగానైనా పెండింగ్ వేతనాలు ఇవ్వాలని పార్టీలు మహిళా సంఘాల వారు కోరుతున్నారు.

- పండుగ పూట వేతనం కరువు
- ఉద్యోగస్తుల్లో కానరాని సంతోషం
- అతిథి ఉద్యోగులకు ఐదు నెలలుగా అందని జీతాలు
- స్కీం వర్కర్లకు తప్పని కష్టాలు



నవతెలంగాణ
- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఒకవైపు తెలంగాణ ప్రభుత్వం దసరా పండగ, బతుకమ్మ ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా జరుపుకోవాలని ప్రభుత్వ శాఖలకు అదేశాలు జారీ చేసింది. బతుకమ్మ ఆడే మహిళలు పండగకు వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలో నిరాష నెలకొంది. బయట బతుకమ్మ ఆడి ఇంటికి పోయి ఉపవాసం ఉండాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో అతిథి అధ్యాపకులకు కళాశాలలు ప్రారంభం అయిన నాటినుండి వేతనాలు రాలేదు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 16 కళాశాలలు 73 అధ్యాపకులు పనిచేస్తున్నారు. మహబూబ్‌నగర్‌లో 15 కళాశాలలు 71 మంది , నారాయణపేటలో 8 కళాశాలలు 44 మంది వనపర్తిలో 12 కళాశాలలు 56 మంది గద్వాలలో 6 కళాశాలలు 41 మంది అతిధి అధ్యాపకులు పనిచేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 422 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1654 మంది అతిధి అధ్యాపకులుగా పనిచేస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం అయిన తర్వాత వీరికి వేతనాలే రాలేదు. అప్పులు చేసి కుటుంబాలు పోషిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 4321 అంగన్‌వాడీ రంగంలో మంది టీచర్లు అంతే మొత్తంలో ఆయాలు పనిచేస్తున్నారు. వీరికి నెల దాటి 12 రోజులు అయినా వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు అప్పుల్లో కూరుకపోతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆశాలు 12వందల మంది ఉన్నారు. వీరికి ఒక నెల వేతనం రావాల్సి ఉంది. గ్రామపంచాయితీ కార్మికులు 1400 మంది ఉన్నారు. వీరికి మూడు నెలల వేతనం అందాల్సి ఉంది. వీఓఏలు 450 మంది ఉన్నారు. వీరికి ఐదు నెలల వేతనాలు అందాల్సి ఉంది. వేతనాలు అందని వారు ఉమ్మడి జిల్లాలో సుమారు పది వేల మంది ఉన్నారు. వీరికి వేతనాలు అందకుండా దసరా పండగ సంతోషంగా ఎలా జరుపుంటారని పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. వీరితో పాటు ఫీల్డ్ అసిసెంట్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వారికి వేతనాలు లేక ఇబ్బందుల్లో ఉన్నారు.

రైతులదీ దయనీయం

ఈ ఖరీఫ్‌లో పంటల దిగుబడి దయనీయంగా ఉంది. అధిక వర్షాలతో పత్తి,మిర్చి పంటలు బాగా దెబ్బతిన్నాయి. ఎకరాకు క్వి.20 రావాల్సి ఉండగా ఈసారి ఐదు క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి కనిపి ంచడం లేదు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం జూన్ మొదటి వారంలో ఇవ్వాల్సిన రైతు బంధు రబీ మొదలవుతున్నా ఇవ్వడం లేదు. ఇక రెండు లక్షల రుణమాఫీ సగం మందికే అయ్యింది. మిగితా వారికి ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని రైతు బరోసా, రుణమాఫీ వెంటనే అమలు చేయాలని కోరుతున్నారు.

చిరుద్యోగులకు వేతనాలు ఇవ్వకపోవడం సరికాదు



జిల్లాలో దసరా పండగల వంటి సంబరాలు జరుపుకోవాలంటే ప్రజలకు ఆర్థిక స్థోమత బాగుండాలి. రైతులు పంటలు అధిక వర్షాల దిగుబడి సగానికి పడిపోయే అవకాశాలు ఉన్నాయి. చిరుద్యోగులకు ఐదు నెలల వేతనాలు రాకుండా పండగలు ఎలా జరుపుకుంటారు.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం రైతులకు బరోసా రుణమాఫీ, చిరుద్యోగులకు వేతనాలు అందజేయాలని కోరుతున్నాం.

ఎ.రాములు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, మహబూబ్‌నగర్

పెండింగ్ వేతనం ఇచ్చి ఉద్యోగ బధ్రత కల్పించాలి

విద్యాసంవతక్సరం ప్రారంభం నాటి నుండి వేతనాలు రాలేదు. అయినా విద్యార్థుల బవిష్యతును దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహిస్తున్నాం. దసరా నాటికైనా వేతనాలు వస్తాయని అనుకుంటే నిరాషే మిగిలింది.ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం మాకు ఉద్యోగ బద్రత కల్పించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతున్నాం.

సదానందం గౌడ్
గెస్టు లెక్చరర్ల సంఘం రాష్ట్ర నాయకులు

సంతోషం ఎలా ఉంటుంది.

ప్రభుత్వం ఏ బాధ్యత అప్పగించినా.. కాదనకుండా పూర్తి చేస్తున్నాం. జనాబా లెక్కలు, ఓటర్ల నమోదు పట్టిక, మరణం వంటి మాకు సంబందం లేని పనులు ఎన్నో చేస్తున్నా... క్రమం తప్పకుండా వేతనాలు ఇవ్వడం లేదు. ఇటువంటి సమయంలో బతుకమ్మ సంబరాలు సంతోషంగా ఎలా జరుపుకోవాలో పాలకులే చెప్పాలి.

చంద్రకల అంగన్‌వాడీ టీచర్, తెలకపల్లి నాగర్‌కర్నూల్ జిల్లా

వచ్చిన అవకాశాలు అందిపుచ్చుకోవాలి : ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ : వచ్చిన అవకాశాలు అందిపుచ్చుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్ లో వన్ విండో స్టడీ అబ్రాయిడ్ ఫేయిర్ 2.0 పేరు తో జయప్రకాశ్ నారాయణ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విదేశాల్లో చదవాలని ఆసక్తి ఉన్న వారికి ఇది గొప్ప అవకాశం అని, బ్యాంకు ద్వారా కూడా లోన్లు వస్తాయని ఆయన చెప్పారు. వన్ విండో పేరుతో ఆర్గనైజ్ చేస్తున్న వీరి ద్వారా మీరు ఉన్నత చదు వులకు విదేశాలకు వెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండ వని ఆయన చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా మెట్రో పాలిటన్ పట్టణాల్లో మాత్రమే జరిగేవని, కానీ గత సంవత్సరం నుంచి మన మహబూబ్ నగర్ లో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న జయప్రకాష్ నారాయణ కళాశాల చైర్మన్ కె ఎస్ రవి కుమార్‌ని, వన్ విండో నిర్వాహకులు యం. వినయ్‌ని ఆయన అభినందించారు. అంతకు ముందు జయప్రకాష్ నారాయణ గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్, డైరెక్టర్ రామారావు, వన్ విండో యం విజయ్, హర్షవర్ధన్ రెడ్డి, పెద్ద విజయ్ కుమార్, జోసెఫ్, డీసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.



-రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు





నవతెలంగాణ- బాలానగర్

ప్రభుత్వం విద్య పైన ఎక్కువ శ్రద్ధ చూపుతోందని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మహబూ బ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయపల్లి గ్రామంలో 18 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి పాఠశాలను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్య పైన ప్రభుత్వం ఆయన అన్నారు.నాలుగవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఒకే దగ్గర విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం ఈ సదుపాయాన్ని కల్పిస్తుందని పేద మధ్యతరగతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఈ సదుపాయం కలుగుతుందని మంత్రి అన్నారు. జాతీయ రహదారికి ప్రక్కన ప్రభుత్వ భూమి 18 ఎకరాలలో 150 కోట్లతో ఈ పాఠశాలను నిర్మించ బోతున్నామన్నారు.జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సకల సదుపాయాలతో పాఠశాల ఏర్పాటు చేస్తున్నామనిఆయన అన్నారు. కేవలము ఏడు నెలలోనే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం. గృహనీలకు 500 కే సిలిండర్. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ విద్యుత్ కల్పిస్తున్నామని అన్నారు. తాను పాదయాత్ర చేసినప్పుడు ప్రతి గ్రామములో ఎన్నో సమస్యలు ఎదురయ్యాయని పాఠశాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఉచితంగా తన వంతు సహాయంగా బూట్లు అందిస్తున్నానని తెలిపారు. బాలానగర్ ఉమ్మడి మండలంలో 116 గిరిజన తండాలు ఉన్నాయని ప్రతి తాండా కు బీటీ రోడ్ ఏర్పాటు చేసేం దుకు ప్రభుత్వం నుండి నిధులు తెస్తానని అన్నారు. ఇంకా ప్రభుత్వ భూమి 20 ఎకరాలు ఉందని క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేస్తామని అన్నారు ప్రైవేట్ పాఠశాలలకు కంటే దీటుగా ప్రభుత్వ పాఠశాలలోనే అందించేందుకు ఆలోచన చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మహ బూబ్నగర్ ఎమ్మెల్యే శ్రీనివాసరెడ్డి, ఉబేదుల్లా కోత్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్,మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎస్పీ జానకి, సీనియర్ నాయకులు కాదు వెంకట్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ తిరుపతి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడి గుట్ట, శంకర్ నాయక్, వెంకటేశ్వర రెడ్డి, కే వెంకట్ రెడ్డి, హరి సింగ్ నాయక్ వివిధ గ్రామాలకు చెందిన ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

ఖాదర్ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



సీపీఐ(ఎం),సీఐటీయూ,ఆటో యూనియన్ నాయకుడు ఖాదర్ మృతి తీరని లోటని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు.సీపీఐ(ఎం) టౌన్ కమిటీ మాజీ సభ్యులు, జిల్లా సీఐటీయూ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖాదర్ గురువారం రాత్రి దివిటీ పల్లి డబల్ బెడ్ రూమ్ లో ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఆయన. కుటుంబానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి , కిల్లె గోపాల్ ,టౌన్ కార్యదర్శి బి చంద్రకాంత్ ,జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, బి రాజ్ కుమార్ తదితరులు ఖాదర్‌కు ఘన నివాళులర్పి, అమిస్తాపూర్ లోని మైనార్టీ స్మశాన వాటికలో అంతేక్రియలో హాజరైయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ప్రకృతి పరంగా ప్రతి జీవి పుట్టడం మరణించడం సహజమని, జీవించినన్ని రోజులు సమాజ మార్పు కోసం ,కార్మికులు కష్టజీవులు ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మహమ్మద్ ఖాదర్ పనిచేశారన్నారు.100 ఎకరాల భూస్వామ్య కుటుంబంలో పుట్టి సాధారణ జీవితం గడిపాడని ఆటో డ్రైవర్ గా, తాపీ మేస్త్రి గా కార్మిక నాయకుడిగా పని చేశాడని,గత 25 సంవత్సరాలుగా సీఐటీయూ ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా, మహబూబ్‌నగర్ టౌన్ కమిటీ సభ్యులుగా , కార్యకర్తగా నాయకుడిగా ప్రజలకు అనేక రకాల సేవలు చేశారని గుర్తు చేశారు. ఆయనకు భార్య ఒక కుమారుడు కోడలు మనవడు వున్నారని తెలిపారు. వారికి సానుభూతి సంతాపం ప్రకటించారు.కమర్అలీ ,గడ్డమీది గోపాల్ ,చిన్న నరసింహులు, యాదయ్య ,నవాబ్ ఖాన్ ,భాను ప్రసాద్,చంద్రయ్య, జనార్దన్ బాలస్వామి, కొత్త గొల్ల రామాంజనేయులు, టిఆర్ఎస్ నాయకులు మురళీధర్ గౌడ్, హాజీ భాయ్, బాలరాజు, తిరుపతయ్య, పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీవితాల్లో విజయదశమి

- దశాబ్దాల నిరీక్షణకు తెర
- 967 ఉపాధ్యాయ పోస్టుల పత్రాలు అందజేత
- మరో డీఎస్సీ వేయాలంటూ నిరుద్యోగుల విన్నపం

ఈ నెల 9న ఉపాధ్యాయులుగా ఎంపికైన వారి కుటుం బాల్లో విజయదశమి నెలకొంది. ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం దశాబ్దాల నుండి ఎదురుచూసిన నిరుద్యోగుల కళ నెరవేరింది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మేఘ డీఎస్సీ వేస్తామని చేసిన ప్రకటన అమలులోకి వచ్చింది. డీఎస్సీలో అర్హత సంపాదించిన ఉపా ధ్యాయులకు ఎంపిక ప్రక్రియ పూర్తి కావడంతో వారి కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఈ ఉద్యోగాలకే ఏబీసీడీ వర్గీకరణ చేయాలన్న డిమాండ్ రావడంతో భర్తీ ప్రక్రియ ఆలస్యం అవుతుందని అందరూ అనుకున్నారు. ముందే నిర్ణయించిన ప్రకారం డీఎస్సీలో ఉత్తీర్ణ సాధించిన వారినీ ఎంపిక చేయడంలో. ప్రభుత్వం ఎటువంటి తాత్సారం చేయ కుండా ముందుకు వెళ్లడంతో భర్తీ ప్రక్రియ సుఖాంతం అయి ంది. మహబూబ్నగర్ జిల్లాలో మొత్తం ఖాళీలు 243 ఉంటే అందులో 214 ఖాళీలను భర్తీ చేశారు. ఇంకా 29 మిగిలి ఉన్నాయి



నోటిఫికేషన్లు వేస్తే మరిన్ని ఖాళీలు భర్తీ

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో నిరుద్యోగ సంఘాలు తెలిపిన వివార ప్రకారం 50 వేల ఖాళీలు ఉన్నాయి. పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి ఆర్డబ్ల్యూఎస్ తో పాటు ఇంకా ఉన్నత విద్యలో భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ వేసి ఖాళీలు భర్తీ చేయాలని నిరుద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

నవ తెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లాలో 285 పోస్టులకు గానూ 256 పోస్టులను భర్తీ చేశారు. 59 పోస్టులను భర్తీ చేయలేదు. జోగులాంబ గద్వాల జిల్లాలో 172 పోస్టులకు గాను 149 పోస్టులు భర్తీ చేశారు .ఇంకా 23 పోస్టులు మిగిలి ఉన్నాయి. వనపర్తి జిల్లాలో 152 పోస్టులకు గాను 126 పోస్టులు భర్తీ చేయగా 26 మిగిలి ఉన్నాయి. నారాయణపేట జిల్లాలో 279 పోస్టులకుగాను 252భర్తీ చేశారు 27 పోస్టులు మిగిలి ఉన్నాయి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 1131 ఖాళీలు ఉన్నాయి అందులో కేవలం 967 మాత్రమే భర్తీ చేశారు. 164 పోస్టులను భర్తీ చేయకుండా నిలిపేశారు.

మిగతా రంగాలలో ఖాళీలను భక్తి చేయాలి

ప్రశాంత్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహబూబ్‌నగర్

విద్యారంగం తో పాటు వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో ఉన్న ఖాళీలను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలి. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు ఖాళీ భర్తీల కోసం క్యాలెండర్ విడుదల చేయాలి. ఏ ఉద్యోగి ఏ నెలలో ఉద్యోగ విరమణ చేస్తాడో అదే తేదీ క్యాలెండర్లో భర్తీ చేసేలా తేదీని ప్రకటించాలి. అప్పుడే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. లేనిచో గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రజావ్యతిరేకతను మూట కట్టుకోక తప్పదు.

చండీ యాగంలో ప్రజాప్రతినిధులు

నవ తెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధి నంచర్ల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి తన నివాసంలో శుక్రవారం ఏర్పాటుచేసిన చండీ యాగం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కే ఎమ్ నారాయణ, యువజన జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ లక్ష్మీకాంత్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



బాలికలు స్వయం సాధికారతకు కృషి

- అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ- వనపర్తి

బాలికలు స్వయం సాధికారత సాధించడానికి ధృఢ సంకల్పంతో కృషి చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ ఉద్బోధించారు. శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని బాలసదన్ లో నిర్వహించిన అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సాధికారత సాధించడానికి ప్రభుత్వం ద్వారా అన్ని అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. చదువులో అయిన ఉద్యోగ విషయంలో అయిన బాయికలకు పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వం ద్వారా బస్సులో సైతం ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. అందుకు ధృఢ సంకల్పం ఎంతో అవసరం అన్నారు. సాధికారత సాధించేందుకు చదువు ఒక్కటే మార్గమని బాలికలు వారికి కల్పిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకోవాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని లక్ష్మమ్మ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారం, సి.డబ్ల్యూ సి మేంబర్స్ వనజ, విష్ణు, విజయ్, డీపీసీఓ రాంబాబు, డిఎంసి భాస్కర్, జెండర్ స్పెషలిస్ట్ శ్రీవాణి, సలోమి, ఫైనాన్స్ స్పెషలిస్ట్ సుమ, ప్రమీల, రాజు, పురుషోత్తం, చిల్డ్రన్ హెూమ్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, కౌన్సిలర్ సంతోషి, సైదమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ



నవతెలంగాణ- ఆత్మకూరు

అమరచింత మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం జిల్లా వ్యవసాయ అధికారి దామోదర్ ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో ఎవరు యూరియా కృతిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రతి షాపులోని స్టాకును,యూరియాను పరిశీలించారు. సీజన్ కు ఒక రైతుకు 50 బస్తాలు యూరియా ఇవ్వవచ్చని తెలిపారు. ఇప్పటికి జిల్లాలో యూరియా కొరత లేదని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరవింద్ పాల్గొన్నారు.

రాములు ఆశయ సాధన కోసం కృషి చేయాలి :సీపీఐ



నవతెలంగాణ- వీపనగండ్ల

ఎం రాములు ఆశయ సాధన కోసం కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అన్నారు. మండల పరిధిలోని బొల్లారంలో ఎమ్ రాములు స్థూపాన్ని బస్టాండ్ చౌరస్తాలో వారి కుమారుడు విక్రమ్ తో పాటు కుటుంబ సభ్యులు రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రాములు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన సభకు ఎం కురుమయ్య అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు హాజరై మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక మాజీ జిల్లా అధ్యక్షులుగా రిటైర్డ్ హెచ్ఎం గా పనిచేస్తూ పేదల పక్షాన పోరాటాలు నిర్వహిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. వారి లేని లోటు వాటికి తీరం నష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు శ్రీహరి, ఉప ప్రధాన కార్యదర్శి గోపాల్, నాయకులు రంజాన్ అలీ, శ్రీరామ్, వంక గోపాల్, కళావతమ్మ చల్మారెడ్డి, రమేష్, డంగు కురుమయ్య, ప్రజానాట్యమండలి కళాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించాలి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి



నవ తెలంగాణ- వనపర్తి

యువత ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధిపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వనపర్తి పట్టణంలో పట్టణ వాసి అయిన ప్రియాంక నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాసిని లేడీస్ ఎంపోరియం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్వయం ఉపాధి పై దృష్టి సారించిన ప్రియాంకను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ సిలిండర్ పత్రాలందజేత

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు., ఆత్మకూరు మండల పరిధిలోని దేవరపల్లి గ్రామంలో శుక్రవారం మక్తల్ నియోజకవర్గం యువజన సంఘం నాయకులు తులసిరాజు ఆధ్వర్యంలో గ్రామానికి సంబంధించిన సబ్సిడీ సిలిండర్ల ప్రెసిడెంట్ కాపీలను గ్రామ పంచాయతీదగ్గర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల ప్రకారం అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, నాయకులు మన్యం, వెంకటేష్, సతీష్ ,శేఖర్, సోమాంజి, కురుమన్న, పాల్గొన్నారు.



అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- వనపర్తి



వనపర్తి పాత మార్కెట్ యార్డులో నిర్మించిన సమీకృత మార్కెట్ సముదాయ దుకాణాల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఇందులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డి అధికారులకు సూచించారు. డిప్పు పద్ధతి ద్వారా చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి ఎమ్మెల్యే, స్థానిక సంస్థల కలెక్టర్ సంచిత్ గంగ్వార్ శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్ సీ క్యాటగిరి ప్రకారం ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని ఇందులో ఎలాంటి పొరపాటు జరగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఎంపికైన లబ్ధిదారుల వివరాలను కేటగిరి వైజ్ గా ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ జిల్లా అధికారి స్వరంజిత్ సింగ్, టెలికం బోర్డు మెంబర్ శంకర్ ప్రసాద్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బీజేపీ

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవతెలంగాణ వీపనగండ్ల

దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను నేషనల్ మోనిటేషన్ పైప్ లైన్ పేరుతో ఆరు లక్షల కోట్ల విలువైన ఆస్తులను కార్పొరేట్ కంపెనీల వ్యక్తులకు దారదత్తం చేస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మండల కేంద్రం లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మాజీ సర్పంచ్ ఎం కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, పేద మధ్య తరగతి ప్రజలపై వారాలు మోపుతూ నడ్డి విరుస్తుందన్నారు. పెరిగిన నిత్యవసర ధరలను నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు. తక్షణమే ధరలను తగ్గించాలన్నారు.పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువులపై కేంద్ర ప్రభుత్వం అధికంగా పన్నులు పెంచడంతో నిత్యవసర వస్తువుల ధరలు అమాంతంగా పెరిగిపోయాయి అన్నారు. నరేంద్ర మోడీ దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందని మండిపడ్డారు.2024 ఏప్రిల్ నుండి అంతర్జాతీయ మార్కెట్లో ముడి చెముడు ధర బ్యారెల్ కి 89. 40 డాలర్ల నుండి 73. 59 డాలర్లు పడిపోయిందని, 18 శాతం మేర తగ్గిందన్నారు అయినా మోడీ ప్రభుత్వ ఆదేశాల మేరకు చమరు ఉత్పత్తి కంపెనీలు దేశంలో రిటైల్లో పెట్రోల్ డీజిల్ ధరలను చేయడం లేదన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలు అధిక ద్రుగోల్బణం నీకి దోహదపడుతున్నాయన్నారు. ఆహార ధాన్యాలు, కూరగాయలు, ఇతర నీతో వస్తువుల ధరలు గడానికి కారణం అవుతున్నాయి అన్నారు. పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రాలక శాసనసభకు ఐదేళ్ల కల్పిస్తున్న రాజ్యాంగాన్ని ఇది ఉల్లంఘిస్తుందన్నారు రాష్ట్రాల హక్కులను కాలరాసే జమిలి ఎన్నికలను తిరస్కరించాలని డిమాండ్ చేశారు. మణిపూర్ లో హింస ఇంకా కొనసాగుతూనే ఉందని 16 నెలల కాలంలో ప్రధాని మోడీ ఒక్కసారి కూడా రాష్ట్ర పర్యటనకు వెళ్లలేదని, సమస్య పరిష్కారానికి అవసరమైన రాజకీయ చర్చలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి బీరన్ సింగ్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇజ్రాయిల్ కు అయిదాల ఎగుమతులపై తక్షణమే నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 15 వరకు సభలు,సమావేశాలు, సదస్సుల ద్వారా ప్రజానీకానికి వివరిస్తూ ఎండగడతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు, ఎం కృష్ణయ్య, మహబూబ్ పాషా ,శాంతమ్మ మండల కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, బాల గౌడ్, నాగరాజు, సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఖాజా హుస్సేన్, నిరంజన్, రవి ప్రసాద్, శేఖర్ రెడ్డి, రామచంద్రయ్య గౌడ్ పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాట లకు సిద్ధం కావాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సీపీఐ(ఎం) కార్యాల యం దగ్గర గ్రామ పార్టీ విస్తృత స్థాయి సమావేశం గ్రామ కన్వీనర్ ఎండి మహబూబ్ పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఎండి జబ్బర్ హాజరై మాట్లాడుతూ గ్రామాలలో నెలకొన్న మౌలిక సమస్యలు పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి పోరాటాలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం హిందూ ముస్లింల మధ్య గొడవలు సృష్టించి మతోన్మాదాన్ని పెంచి పోషించేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. రైతు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు . నిత్యవసర ధరలను అదుపు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం లేదన్నారు. రైతు వ్యతిరేక చట్టాలు మళ్లీ తీసుకొచ్చేందుకు కుట్ర చేస్తుందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు కల్పిస్తూ పేద ప్రజలకు రాయితీలు విస్మరిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం లో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతు భరోసా, విద్యార్థినిలకు స్కూటీలు, ఇందిరమ్మ ఇండ్లు, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తు ందన్నారు. పంట రుణమాఫీ కూడా పూర్తిగా చేయకుండా ఇంకా 18 వేల కోట్లు చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. సన్న రకాలకు 500 బోనస్ అని చెప్పడం కాదని అన్ని రకాల పంటలకు బోనస్ కల్పించాలని డిమాండ్ చేశారు. చిన్నంబాయి మండలంలో 38 సంవత్స రాలుగా శ్రీశైలం నిర్వాసితులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. పాలకులు మారుతున్న భూనిర్వాసితులకు ఉద్యోగాలు రావడంలేదని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్నాయని, ఇచ్చిన హామీల అమలు కోసం రానున్న రోజుల్లో చేపట్టే ఆందోళన పోరాటాల్లో పార్టీలకు అతీతంగా ప్రజలు ఐక్యమై పోరాటాలు చేయాల్సి వస్తుందన్నారు ఈనెల 20న గోపాల్దిన్నెలో సీపీఐ(ఎం) మండల మహాసభ,



వీపనగండ్లలో అక్టోబర్ 9 ,10 తేదీల్లో. సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మహాసభల జయప్రదం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి మహబూబ్ పాషా, మండల కమిటీ సభ్యులు కాజా హుస్సేన్, రవి ప్రసాద్ గ్రామ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎం వెంకటస్వామి, పడిగన్న, నాయకులు బిచ్చన్న మధుగం శ్రీనివాసులు, నడిపి కాజా, వెంకటేష్, మౌలాలి, శ్రీనివాసులు ,కృష్ణయ్య, వెంకటయ్య, బుచ్చన్న, శంకర్, హుస్సేన్ మహిళా నాయకురాలు దేవతమ్మ పద్మమ్మ, హుస్సేన్ పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రతతోనే విష జ్వరాల దూరం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- కొత్తకోట, మదనాపూర్ మండలాల్లో కలెక్టర్ పర్యటన



నవతెలంగాణ- వనపర్తి /మదనాపురం

మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు దరి చేరకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కొత్తకోట మండలంలోని కానాయపల్లి గ్రామంలో పర్యటించి డ్రై డే నిర్వహణను పరిశీలించారు. గ్రామంలో ఇటీవల డెంగ్యూ బారిన పడిన వారి ఇంటిని సందర్శించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విషజ్వరాల బారిన పడకుండా ఉండేందుకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రమ్ములు లేదా కూలర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటించి పరిసరాల పరిశుభ్రత గురించి ఆశా వర్కర్లు అవగాహన కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు. గ్రామంలో ఫీవర్ సర్వే వివరాలను పరిశీలించారు. గ్రామంలో దోమల బెడద తగ్గించేందుకు ఫాగింగ్ చేయాలని పంచాయతి కార్యదర్శికి సూచించారు. అంతకుముందు కొత్తకోటకు మంజూరు అయిన 50 పడకల ఆస్పత్రి కోసం తహసీల్దార్ తో కలిసి గుంపుగట్టు సమీపంలో స్థల పరిశీలన చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సందర్శన

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత లేకుండా చూసుకోవాలని, అవసరమైన మందుల్ని సీడీఎస్ నుంచి తెప్పించాలని వైద్యాధికారులకు సూచించారు. కొత్తకోట, మదనాపురం మండల కేంద్రాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. ఆస్పత్రుల్లోని ఈడిడి, ఒపి రిజిస్టర్లను పరిశీలించిన అనంతరం ఐపీ, డెలివరీ వార్డులను కలెక్టర్ పరిశీలించారు. ఐపీ వార్డులో చికిత్స పొందుతున్న గర్భిణులకు హిమోగ్లోబిన్ మెరుగుదల కోసం మంచి





ఆహారాన్ని తీసుకోవాలని జాగ్రత్తలు చెప్పారు. రోగులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణుల డెలివరీల వివరాలను అడిగిన కలెక్టర్ మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని అభినందించారు. ల్యాబ్ లో రోగులకు చేస్తున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మదనాపురం మండలంలోని వనపర్తి రోడ్ రైల్వే స్టేషన్ లో నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను సందర్శించి ఎలా నడుస్తోంది. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మదనాపురం తహసీల్దార్ అబ్రహం, ఎంపీడీవో ప్రసన్న కుమారి, వైద్య శాఖ ఏవో సాయినాథ్ రెడ్డి, పీవో పరిమళ, వైద్యాధికారిణి అసియా బేగం, మదనాపురం మండల స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున్,తహశీల్దార్ అబ్రహం లింకన్,ఎంపీడీవో ప్రసన్న కుమారి, వైద్య శాఖ ఏవో సాయినాథ్ రెడ్డి, పీవో పరిమళ, వైద్యాధికారిణి అసియా బేగం,డాక్టర్ భవాని రెడ్డి,ఏపిఎం కృష్ణవేణి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

గోవర్ధనగిరి సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శిగా రవిప్రసాద్

నవతెలంగాణ వీపనగండ్ల



మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో సీపీఐ(ఎం) కార్యాలయం దగ్గర గురువారం రాత్రి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ సమక్షంలో సీపీఐ(ఎం) గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి బి రవి ప్రసాద్ కమిటీ సభ్యులుగా ఖాజా హుస్సేన్, మౌలాలి, రేవతమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాల్ రెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి మాబు పాషా, మండల కమిటీ సభ్యులు ఖాజా హుస్సేన్ పార్టీ సీనియర్ నాయకులు ఎం వెంకటస్వామి, పడిగన్న శ్రీనివాసులు, మౌలాలి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

వీపనగండ్ల : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధేయమని సంగినేనిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ లక్ష్మయ్య పార్టీ సీనియర్ నాయకులు చిన్నారెడ్డి అన్నారు . మండల పరిధిలో సంగినేనిపల్లి గ్రామంలో మహాలక్ష్మి పథకం కింద గ్యాస్ సిలిండర్ సంబంధించిన 500 రూపాయల రాయితీ ధ్రువపత్రాలను శుక్రవారం రోజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఎస్ రాముడు, గ్రామ నాయకులు ఎస్ లక్ష్మణ్, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు రామచంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

స్థానిక సంస్థల కలెక్టర్‌కు బీఆర్ఎస్ వినతి



నవతెలంగాణ- వనపర్తి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులపై చూపిస్తున్న వ్యత్యాసాన్ని పరిశీలించి చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ను శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు జిల్లా కేంద్రం పరిధిలోని నల్లచెరువు కట్టపై ఉన్న గ్రిల్స్ కు కాంగ్రెస్ పార్టీ గుర్తు వచ్చేలా మూడు రంగుల కలర్స్ వేశారని, పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణంలో ఫ్లెక్సీలు, చెరువు కట్టలపై పరిశుభ్రత పట్ల మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం పై వివరించినట్లు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ అధ్యక్షులు పి.రమేష్ గౌడ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, కౌన్సిలర్స్ బండారు కృష్ణ, నాగన్న యాదవ్, స్టార్ రహీం, సయ్యద్ జమీల్ తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ- పెబ్బేరు



పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి ఉన్నారు. శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డ్రై డే ఫ్రైడే సీసనల్ వ్యాదుల పైన అవగాహన కార్యక్ర మంను పెబ్బేరు పురపాలక సంఘం లోని 1వ వార్డు లో నిర్వహి ంచారు. మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీ సాయి ఇంటికీకి తిరిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని అనారోగ్య సమస్యలపైన అప్రమత్తంగా ఉండాలని, అశ్రద్ద చేయకుండా డాక్టర్ ని సంప్రది ంచాలని సూచించారు. ఇ కార్యక్రమం లో డిప్యూటీ శ్రీనివాసులు, జిల్లా మలేరియా అధికారి కుమార స్వామి, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ గణేష్ బాబు, స్పెషల్ ఆఫీసర్ మీరాజ్ అహ్మద్, మెడికల్ ఆఫీసర్ హరినాథ్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ రాజశేకర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, గంగన్న, రాజు, బాలయ్య, ఆశాలు మున్సిపల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

నవతెలంగాణ - మదనాపురం

నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ అండగా నిలబడుతుందని మదనాపురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి అన్నారు.మదనాపురం మండలంలోని అజ్జకోలు గ్రామానికి చెందిన రవి ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగం సంపాదించాడు.శుక్రవారం నాయకులు రవిని శాలువాలతో ఘనంగా సత్కరించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టిన పేదింటి బిడ్డ టీచర్ పోస్టు దక్కించుకోవడం చాలా సంతోషకరమని అతి చిన్న వయసులో ఉద్యోగం పొంది గ్రామానికి మంచి పేరు తెచ్చినటు వంటి రవిని చూసి యువత స్ఫూర్తి పొందా లన్నారు.విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నతంగా ఎదిగి జన్మనిచ్చిన తల్లితండ్రులకు , గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 10 నెలల్లోనే ఎన్నో నోటిఫికేషన్లు ఇచ్చి



నిరుద్యోగులకు న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి మండల అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు రాజి రెడ్డి, సాయిబాబా, వాయిపట్ల పెద్ద కొండన్న, సుతారం మహేష్, బాలకృష్ణ, బడికిని దేవేందర్, శీను తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డిని కలిసిన కంబాలాపురం గ్రామ ఎస్సీ కాలనీవాసులు

నవతెలంగాణ పెబ్బేరు

శ్రీరంగాపూర్ మండల పరిధిలోని కంబలాపురం గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీ వాసులు మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డిని కలిసి వారి గ్రామంలో పలు సమస్యల గురించి మేఘారెడ్డికి తెలపడం జరిగింది. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి అతి త్వరలో మీ గ్రామంలో పర్యటించి సమస్యలను తెలుసుకొని వాటిని ఎస్సీ కాలనీ లో ఉన్నటువంటి ప్రధాన సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం..

- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఫోర్ సెల్ చైర్మన్ రాహుల్ రెడ్డి



నవతెలంగాణ-అచ్చంపేట

అంతర్జాతీయ స్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించాలని లక్ష్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం ప్రజా పాలనా ప్రభుత్వం చరిత్ర నిర్ణయమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర పోర్టల చైర్మన్ రాహుల్ రెడ్డి అన్నారు. శుక్రవారం నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 28 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. మొదటి విడతలోనే ఉప్పునుంతల మండలం రాయిచేడ్ గ్రామం వద్ద నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణలు శంకుస్థాపన చేశారన్నారు. కులం, మతం, జాతి, వర్గ అంతరాలు లేని విద్యను అందించడం ప్రభుత్వ లక్ష్యమన్నారు.

కొల్లాపూర్ ఆర్డీఓగా ఏ.యాదగిరి



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ రెవిన్యూ డివిజనల్ అధికారిగా పని చేసిన నాగరాజు నిర్లక్ష్యంగా అవినీతి ఆరోపణలతో సస్పెండ్ అయ్యారు. ఆ స్థానంలో ప్రస్తుతం నాగర్‌కర్నూల్ పాలమూరు-రంగారెడ్డి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఏ.యాదగిరినీ ఎఫ్ఏసీ అదనపు బాధ్యతలుగా కలెక్టర్ ఆదేశాలను జరిచేశారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించడంతో అధికారులు స్వాగతించారు.

మట్టి రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మత్తులు



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని కంటోన్‌పల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న తిని గుంతలమయంగా మారింది. దసరా పండగ పురస్కరించి గ్రామ మాజీ సర్పంచ్ రామకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ సురేందర్‌లు గ్రామస్తుల ఇబ్బందులను గుర్తించి దాదాపు రూ.1లక్షలు స్వంత ఖర్చులతో మట్టి పోయించి గుంతలను పూడ్చారు. అలాగే రోడ్డుకు ఈరువైపులా మొర్రం పోసి చదును చేశారు.

యాదవులంతా ఏకం కావాలి..

- నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-ఊరుకొండ

యాదవ కులస్తులంతా ఏకం కావాలని, యాదవ సమస్యలపై ప్రతి ఒక్కరు ఉద్యమించాలని మండల యాదవ సంఘం నూతన అధ్యక్షుడు గోవిందు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు లాలు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ సంఘం మండల అధ్యక్షులుగా గోవిందు శ్రీనివాస్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అని రంగాల్లో యాదవులకు సమన్యాయం జరగాలని కోరారు. యాదవుల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలని, యాదవులంతాఏకమై సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతంలో 5 గొర్రెలు మృతి



నవతెలంగాణ-బిజినేపల్లి

విద్యుత్ నియంత్రిక వద్ద విద్యుత్ తీగలకు తగిలి ఐదు గొర్రెలు మృతి చెందాయి. బాధితుడు చంద్రకంటి తిరుపతయ్య శుక్రవారం తెలిపిన వివరాల మేరకు గ్రామ సమీపంలోని విద్యుతు నియంత్రిక చుట్టూ ఉన్న గడ్డి మేస్తుండా ఐదు గొర్రెలు విద్యుత్ ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. గమనించిన గొర్రెల కాపర్లు వెంటనే మిగతా గొర్రెలు అటుగా పోకుండా దూరంగా వెళ్ళగొట్టారు. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎపుగా పెరిగిన చెట్లను, గడ్డి తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే రూ.80 వేల విలువైన గొ. ర్రెలు మృత్యువాత పడ్డాయని గ్రామస్తులు ఫలువురు విమర్శించారు. బాధిత గొర్రెల కాపరికి విద్యుత్ శాఖ అధికారులు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

ఘనంగా మండల ఆవిర్భావ దినోత్సవం..



నవతెలంగాణ-ఊరుకొండ

ఊరుకొండ మండల ఆవిర్భావ దినోత్సవాన్ని మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మండల 9వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పంజాగుల కృపయ్య, ఖలీల్ పాషా, జగదీష్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మన్యం రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి, చంద్రమౌళి, రాచకొండ గోపి, సందీప్, వెంకటేష్, రాజు, శ్రీశైలం, రాములు, నరేష్, మహేష్, యాదగిరి, మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


ఐమాక్స్ లైట్లు ప్రారంభం



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండల పరిధిలోని గోపులాపూర్‌లో ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.6లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లను తహసిల్దార్ జయంతి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి దేశానికి పట్టు కొమ్మలని గ్రామాలలో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల గోపాల్ యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్, సొసైటీ డైరెక్టర్లు మహేష్ నాయుడు, బాలరాజు పాల్గొన్నారు.

దుర్గామాత ఉత్సవాలకు రూ.లక్ష విరాళం



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల పరిధిలోని కాంసానిపల్లి గ్రామంలో వీర శివాజీ యూత్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను, అమ్మవారి నవరాత్రులను నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది నిర్వహించే దుర్గామాత ఉత్సవాల నిర్వహణ కోసం దాతలు వివిధ రూపాల్లో కానుకలు, డబ్బులు అందజేస్తున్నారు. అందులో భాగంగానే గత కొన్ని సంవత్సరాలుగా కాంసానిపల్లి గ్రామానికి చెందిన పోల సాయిబాబు ప్రతి ఏడాది రూ.లక్ష విరాళం అందజేస్తున్నారు. శుక్రవారం కమిటీ సభ్యులకు దాతలు పోల సాయిబాబు, పోల గౌతమ్ దుర్గామాత కమిటీ సభ్యులకు రూ.1 లక్ష, 1 వెయ్యి 116 అందజేశారు. పోల సాయిబాబు, ఇతర దాతలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సగర సంఘానికి సంపూర్ణ సహకారం అందిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కందనూలు

సగర సంఘానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన సగర సంఘం నూతన కార్యవర్గం సభ్యులు జిల్లా అధ్యక్షుడు పి.గట్టు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సగర సంఘానికి అవసరమైన తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. తాపీ మేస్త్రీలు ఇతర కార్మిక రంగంలో స్థిరపడిన వారందరికీ ప్రభుత్వపరంగా పథకాలు అందించడమే కాకుండా వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాటుపడుతుందన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన సగర సంఘం బాధ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పి.గట్టు శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల సుధాకర్, కోశాధికారి పడకంటి రాజు, పట్టణ సగర సంగమ అధ్యక్షుడు కొమ్ముల బాలయ్య, జిల్లా మేస్త్రీల సంఘం అధ్యక్షుడు అల్లం రాముడు, సలహాదారులు కొమ్ముల జానకి రాములు మేస్త్రి, కొమ్ముల శ్రీనివాసులు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు అధికారులు సంసిద్ధంగా ఉండాలి

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి/వంగూరు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం దసరా పండుగ రోజున ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా కొండారెడ్డిపల్లి గ్రామానికి వస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని సంబంధిత శాఖల అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీ భవనంలో ముఖ్యమంత్రి భద్రతా సిబ్బంది, ఎస్పీ, అదనపు కలెక్టర్ దేవ సహాయం, అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు ప్రతి విభాగానికి ఒక అధికారిని నియమిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రోడ్ల మరమ్మత్తులు, రెడ్ కార్పెట్లు, నిరంతరాయ విద్యుత్తు, పుష్పలంకారణ, వైద్య శిబిరాలు, అంబులెన్సు, సీటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేస్తుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలన్నారు. అధికారులను సమన్వయం చేస్తుకుంటూ ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లను పరిశీలిస్తూ పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టరు తెలిపారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికార యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు, చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ముఖ్యమంత్రి తిరిగి వెళ్ళేవరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో ముఖ్యమంత్రి ప్రారంభించే అభివృద్ధి పనులను కలెక్టర్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయా శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల డీఈ, ఏఈలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.





రాష్ట్రానికే నల్లమల్లలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఆదర్శం కావాలి

- ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ



నవతెలంగాణ-ఉప్పునుంతల

నల్లమల్ల రాష్ట్రానికి ఆదర్శం కావాలని కృషి చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవితో కలిసి ఆయన శుక్రవారం మండల పరిధిలోని రాయిచెడు గ్రామ శివారులో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ బాయ్స్(సమీకృత భవనాల నిర్మాణం) 300కోట్ల వ్యయంతో చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నాలుగో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు అన్ని కులాలకు సంబంధించిన విద్యార్థులకు(అంతర్జాతీయ స్టాండర్డ్ స్టడీ) ఉన్నత విద్యా చదువుకునే గొప్ప సువర్ణ అవకాశం కలిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఈ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం ఇక్కడున్నటువంటి వాతావరణ పరిస్థితుల దృష్ట మరో ఊటిని తలపిస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 28 నియోజకవర్గాల్లో మొదటి విడతగా శంకుస్థాపనలు చేయటం, అందులో అచ్చంపేట నియోజకవర్గం నుండి శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి విప్లవ నాయకుడని ఎన్నికల హామీలతో పాటు కొత్త హామీలను కూడా అమలు చేస్తూ హైదరాబాదులో వరదలకు అడ్డుకట్ట వేసే విధంగా తన పాలన కొనసాగిస్తున్నాడన్నారు. నల్లమల్ల అందాలను ఢిల్లీలో గుర్తెరిగెలా చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్మాణాలు చేపట్టే 28 ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్‌లో అచ్చంపేట నియోజకవర్గంలో నిర్మించే స్కూల్ తెలంగాణ రాష్ట్రంలోనే ఎత్తైన ప్రదేశంగా మొదటిస్థానంలో నిలిచేలా నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, ఆర్అండ్‌బీ డీఈ జలందర్, ఈఈ నరేందర్, ఆర్డీవో మాధవి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి గోవర్ధన్, చైర్మెన్ కల్యాణి, వెంకట్రెడ్డి, ఎంపీడీఓ మోహన్లాల్, ఎంఈఓ చంద్రశేఖర్, గురుకులం ప్రిన్సిపాల్ యామిని, డీసీసీబీ ఉమ్మడి జిల్లా చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్ట అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ అనంత ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ నాయకులున్నారు.



నాగర్‌కర్నూల్ రూరల్ : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరులో మొదటి జాబితాలో నాగర్‌కర్నూల్ పేరు లేదని, ఎంపీ మల్లు రవి సహకారంతో ప్రస్తుతం తూడుకుర్తిలో శంకుస్థాపన చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఎకరాల స్థలం జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండటం పాఠశాల ఏర్పాటుకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. 25 ఎకరా స్థలంలో 2,500 మంది విద్యార్థులకు 4వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఈ పాఠశాలలో విద్య అందుతుందన్నారు. నియోజకవర్గంలో తొలి భారీ అభివృద్ధి ప్రాజెక్టు అన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో జిల్లా ఆస్పత్రి, తూడుకుర్తి, ఇంద్రకల్, పాలెం, పోతురెడ్డిపల్లికి సబ్ స్టేషన్లు మంజూరు అయ్యావని, మరో మూడు కూడా మంజూరు అవుతాయన్నారు. నాపై చిల్లర మాటలు మాట్లాడే వారికి తాను ఇలాంటి అభివృద్ధి పనులతో సమాధానం ఇస్తానన్నారు. ప్రజలందరూ అభివృద్ధి పనుల్లో నాకు సహకరించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆర్డీఓ సురేష్, విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్ధినిగా వాసవి మాత



నవతెలంగాణ-కందనూలు

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వాసవి కన్యకా పరమేశ్వరి మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా విశేష పూజలు, సామూహిక పూజ, కుంకుమార్చన, మహా నీరాజనం నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు పలువురిని సన్మానించారు.

వంగూరు : మహీససుర మర్ధిని అవతారంతో వెలసిన దుర్గ మాత. మండల కేంద్రంతో పాటు కోనాపూర్, రంగాపూర్, పోల్కంపల్లి గ్రామాలలో ప్రతిష్టాపించిన దుర్గాదేవి శరన్నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహిషాసుర మర్ధిని దేవి అవతారంతో ఉన్న దుర్గాదేవికి వివిధ అలంకరణలతో ముస్తాబు చేసి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ప్రతి స్థాపించిన దుర్గాదేవి పూజ కోనాపూర్‌లో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు జరిపించారని మాజీ సర్పంచ్ పరుశరాములు అన్నారు. వివిధ కళాకారులచే బతుకమ్మలు, కోలాటాలు పెద్ద ఎత్తున కనువిందు చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు క్యామ మల్లయ్య, భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, శివ, సైదులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.





పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దసరా పండుగ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం దుర్గామాతకు సోమిశెట్టి అనసూయమ్మ బాలకృష్ణయ్య, సోమిశెట్టి హేమలత, సత్యం, సోమిశెట్టి వరలక్ష్మి, రాజశేఖర్ కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో హోమం చేసి దుర్గామాతకు పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పోల చంద్రమౌళి, కార్యదర్శులు జే.సాయి ప్రకాష్, జె.శంకర్, గుంత సుధాకర్, గుంత సాయి ప్రకాష్, జనంపల్లి శ్రీనివాసులు, పోల రాజశేఖర్, లక్ష్మణ్ శెట్టి, సోమిశెట్టి సాయి ప్రకాష్, సోమిశెట్టి లక్ష్మీనరసింహ, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ-తిమ్మాజిపేట

మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో శుక్రవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని మహిళలు తమ తమ ఇండ్లలో పలు రకాల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను డబ్బులు మేళతాళాలతో వీధుల గుండా ఊరేగింపుగా వచ్చారు. స్థానిక దేవాలయం వద్ద బతుకమ్మలు ఉంచి బతుకమ్మ వేశారు. అనంతరం బతుకమ్మలను తీసుకొని ఊరేగింపుగా వెళ్లి గ్రామ సమీపంలోని ఊర చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జల్లి తిరుపతమ్మ పాపయ్య శేఖర్ రెడ్డి జల్లి రమేష్ మహిళలు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

విజేతరకు బహుమతులు అందజేత..



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలో బతుకమ్మ పండుగ సందర్భంగా శుక్రవారం చిన్నారులకు బతకమ్మ పోటీలను నిర్వహించారు. చిన్నారులు రంగు రంగుల పూలతో బతకమ్మలను తయారుచేశారు. ఈ పోటీలలో గెలుపొందిన జాహ్నవి, పరిణీతలకు మొదటి బహుమతి రూ.500, రెండవ బహుమతి భయ్యా రేణుకకు రూ.400, మూడో బహుమతి గడ్డికోపుల శ్వేతకు రూ.300, నాలుగో బహుమతి మద్దని నందినికి రూ.250, నాలుగో బహుమతి శ్వేతకు రూ.200, ఐదో బహుమతి జాహ్నవికి రూ.100 ప్రోత్సాహక బహుమతులుగా గ్రామ యువ నాయకులు కంటి పిల్ల రాముడు, దేవరపాగ ఏసు, గడ్డికోపుల ఎల్లయ్య, ముచ్చటోతు శంకర్, ఇరగ దిండ్ల మల్లేష్, జెట్టి కురుమయ్య, గుజ్జల బిచ్చనలు అందజేశారు.

తాలూకాస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ పెద్దకొత్తపల్లి

దసరా పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోనిసాతాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శివరాజేశ్వరరావు సహకారంతో తాలూకా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్ గౌడ్, స్థానిక ఎస్సై సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని తాలుకాస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరం కబడ్డీ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, ఎస్సై సతీష్ కుమారులు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి దసరా పండుగ రోజు అయిన శనివారం బహుమతుల ప్రధానం జరుగుతుందని శివ రాజేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, గంట్రావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చిన్నయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాలరావు, సాతాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కుందేల పద్మమ్మ పరశురాముడు, కోల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీలు వడ్డే వెంకటయ్య, నారాయణరావు, గ్రామ సీనియర్ నాయకులు దౌడ తులసయ్య, రిటైర్డ్ టీచర్ ఆనంద జ్యోతి యూత్ కాంగ్రెస్ జూపల్లి యువసేన నాయకులు అరిపల్లి అర్జున్ యాదవ్. బోడ శేషయ్య. ఎం కురుమయ్య. నగేష్. ఎండి సలీం.ఎస్ ఆంజనేయులు. డి.రాజు, ఎస్.రాజు, బి.మల్లేష్. కుసుమకరరావు, మహేష్, రవి, రాజు, సుధాకర్. హనుమంతు. కాసిం.మరియు గ్రామ ప్రజలు, క్రీడా కారులు యువకులు ప్రజలు పాల్గొన్నారు.

యూపీఎస్సీలో పెంట్లవెల్లి విద్యార్థి సత్తా



నవతెలంగాణ-పెంట్లవెల్లి

మండలంలోని యువకులు పోటి పరీక్షల్లో తమ సత్తా చాటుతున్నారు. 2023 డిసెంబర్‌లో జరిగిన యూపీఎస్సీలో పెంట్లవెల్లి గ్రామానికి చెందిన దుస్స బాలకృష్ణ సత్తా చాటారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టి సాధారణ జీవితం గడుపుతూ జీవన ఉపాధి కోసం చికెన్ కొట్టు పెట్టుకొని జీవనం సాగిస్తున్న ఒక మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన విద్యార్థి జాయింట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హోం ఎఫైర్స్ యూపీఎస్సీ రిక్రూమెంట్ సిక్స్ సెక్షన్‌లో ఉద్యోగం సంపాదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం కోసం ఎంతో కష్టపడ్డానని చిన్నప్పటి నుండి ఎంతో కష్టపడి విద్యను అభ్యసించానని కష్టానికి ప్రతిఫలంగా ఉద్యోగం సంపాదించానన్నారు. ఇందులో భాగంగా అక్టోబర్ 15న కర్ణాటక రాష్ట్రంలో బాధ్యతలు చేపడతానని ఆయన తెలిపారు.

వాలీబాల్ పోటీలు



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని శాయిన్‌పల్లి గ్రామంలో మాదంశెట్టి ఉషన్న, నారమ్మల జ్ఞాపకార్థంగా శుక్రవారం గ్రామస్థాయి వాలిబాల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన స్థానిక ఎస్సై నాగశేఖర్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని టాస్ వేసి ఆటలు ప్రారంభించారు. తర్వాత ఆయన మాట్లాడుతూ గ్రామంలో మాధంశెట్టి దస్తగిరి పెట్టిన ఈ క్రీడా ఈ రోజులలో యువతకు మంచి క్రమశిక్షణ, శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడుతుందన్నారు. అదేవిధంగా వారు సత్మార్గంలో నడుచుకోవడానికి, గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని తమ భవిష్యత్తును సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. గ్రామంలో వాలీలాల్ ఆటలు నిర్వహించిన్నందుకు గ్రామ పెద్దలు అడ్వొకెట్ శేఖర్, టీచర్ లక్ష్మయ్య, కానిస్టేబుల్, మల్లేష్, బిసం కుర్మయ్య, వైద్యం మన్నెం కొండా, నార్లపురం యాదయ్య, యువకులు గుంటి సింగోటం, అనిల్, ఆదిత్య, సాగర్, ముని, నర్సింహా, వంశీ, రాజు, క్రీడాకారులు దస్తగిరి కృతజ్ఞతలు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సాయంత్రం దుర్గామాత దగ్గర బహుమతులు అందచేస్తామని పెద్దలు తెలిపారు.

వీరభద్ర స్వామిని దర్శించుకున్న మాజీ ఎంపీపీ



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ సమీపానగల దేవసూకూరులో వెలసిన వీరభద్ర స్వామిని శుక్రవారం మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించారు. ఆయన వెంట గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, రాజు, సురేష్ గౌడ్, సీనియర్ నాయకులు, తదితరులుఉన్నారు.



పత్తి కొనుగోలు కేంద్రాలను .. ఏర్పాటు చేయాలి

- భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు ప్రవీణ్ కాంత్

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వం వెంటనే జిల్లా వ్యాప్తంగా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల అధ్యక్షులు ప్రవీణ్ కాంత్, మండల ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయంలో, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి గణేష్ రెడ్డికి పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు పత్తి కొనుగోలు ప్రారంభించని కారణంగా పత్తి పండించిన రైతులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించని కారణంగా ప్రైవేటు పత్తి కొనుగోలు వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా కొనుగోలు చేయడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 25 రోజుల నుంచి పత్తి పొలాలలో కూలీలు పత్తి ఎరుతున్నారని ఏరిన పత్తిని రైతులు ఎక్కడ అమ్ముకోవాలో తెలియడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభు త్వం పత్తి రైతులకు మేలు చేసే విధంగా పత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ మండల సహాయ కార్యదర్శి ఆంజనేయులు, రాజు , గోపాల్ రెడ్డి , సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు.. నూతన వస్త్రాల పంపిణీ


- బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరిటి హరితేజ



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి సూరిటి హరితేజ ఆధ్వర్యంలో దసరా పండుగ కానుకగా నూతన దుస్తులు, మిఠాయిలు పారిశుద్ధ కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా హరితేజ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పారిశుద్ధ కార్మికులు నిత్యం రోడ్లపై ఉండే చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తూ రోడ్లను, ప్రధాన వీధులను పరిశుభ్రంగా ఉంచడంలో వారి శ్రమ ఎంతో దాగి ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్.సూర్య మోహన్ రెడ్డి, యువక మండలి అధ్యక్షులు పి.రవికిరణ్, కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి, కాం గ్రెస్ నాయకులు కే.హరీష్, రామకృష్ణరెడ్డి, జె మల్లయ్య, పెంటమీది రాఘ వేందర్, పి.రామకృష్ణ,దండు రాములు, మంగలి రఘు, టైసన్ రఘు, పెంట మీదిసత్తయ్య, కావలిబాలరాజు, గుపాచెన్నయ్య మల్లేష్ పాల్గొన్నారు.

ఘనంగా తెప్పోత్సవం



నవతెలంగాణ - మక్తల్

వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన కొలనులో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు హంస వాహనంపై జలవిహారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారి కోనేరు చుట్టూ అడుగుల భజన, పలకల కోళ్ల తో అమ్మవారి పాటలతో భజనలు చేశారు. మహిళలు దాండియా నృత్యాలు చేస్తూ అందరిని అలరించారు. మొదటగా స్థానిక శాసన సభ్యులు వాకిటి శ్రీహరి , లలితమ్మ దంపతులు ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 18 సంవత్స రాల నుంచి దసరా నవరాత్రులు ఘనంగా జరుపుకుంటున్నామని, అందులో భాగంగా సాక్షాత్తు తిరుమల తిరుపతి దేవస్థానం వారు తిరుమల కోనేరులో స్వామివారిని జలవిహారంలో ఏలా చేస్తారో అదే మాదిరిగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ లేని విధంగా మక్తల్ పట్టణంలో అమ్మవారు హంస వాహనంపై జలవిహారం చేయడం, దానిని తిలకించడానికి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శించుకుని, అమ్మవారి కృపకు పాత్ర లవుతున్నానని, ఈ అదృష్టం అమ్మవారు మాకు కల్పించడం, ఈ తెప్పోత్సవం ద్వారా పట్టణ పరి సర గ్రామాల ప్రజలు అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి, ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టా సురేష్, మాజీ సర్పంచ్ కొత్త సూర్యనారాయణ గుప్తా,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, తహసీల్దార్ సతీష్ కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టీ. కొండయ్య, నేరేడుగం పశ్చిమాది విరక్త మఠం సిద్ధి లింగేశ్వర స్వామీజీ, ప్రజా ప్రతినిధులు, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో.. వ్యక్తి రిమాండ్



నవ తెలంగాణ - పెబ్బేరు

చోరీ కేసులో కంసాలి బ్రహ్మయ్య అనే వ్యక్తిని రిమాండ్ తరలించినట్లు ఎస్ఐ ఆది ప్రసాద్ రెడ్డి తెలిపారు. పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో గత రెండు నెలల నుంచి పగటి సమయంలో తాళం వేసిన ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న కంసాలి బ్రహ్మయ్య తండ్రి పేరు

నరసన్న అనే వ్యక్తి శుక్రవారం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఆయన బండిలో ఇనుపరాడు ఉన్నది. అట్టి వ్యక్తి పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా పీఎస్ కు తీసుకొచ్చి విచారణ చేపట్టారు. దీంతో ఆయన పెబ్బేరు పట్టణ పరిధిలో మూడు దొంగత నాలు , కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మళ్ళపల్లి గ్రామంలో రెండు దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారు.అట్టి కేసులకు సంబంధించిన రూ.26 వేలు, రెండు కాళ్ల పట్టీలు రెండు కమ్మలు, ఒక చిన్న ఉంగరంను ఆయన నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నేరసుడు నేరం ఒప్పు కున్నందునకంసాలి బ్రహ్మయ్యను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ప్రొసీడింగ్‌ల పంపిణీ



నవతెలంగాణ - మక్తల్

మక్తల్, మంతన్‌గోడ్ గ్రామంలో మహాలక్ష్మి పథకం గ్యాస్ సిలిండర్ ప్రొసీడింగ్‌లను మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి శుక్ర వారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క మంతన్ గోడ్ గ్రామానికి దాదాపు రూ. 5 కోట్ల రైతు రుణ మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా రూ.500లకు సిలిండర్ పథకంలో 474 మందికి ప్రొసీడింగ్ లు వచ్చాయని పేర్కొన్నారు. ఇల్లు లేని ప్రతి పేదోడికి రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్ , కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ(ఎం) మహాసభలు

నవతెలంగాణ - నారాయణపేట

ఆర్థిక దోపిడీ, సామాజిక దౌర్జన్యాలను సమరసీలంగా ఎదుర్కోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ.సాగర్, రాష్ట్ర నేత భూపాల్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్‌పల్లిలో గ్రామంలో జరిగిన దామరగిద్ద మండల 7వ మహాసభలలో ముఖ్య వక్తలుగా హాజరై ప్రసంగించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ దేశ ఐక్యతకు ముప్పుగా మారు తోందన్నారు. దేశ సంపదను బడాబాబులకు అప్పజెప్తోందని విమర్శించారు. భారత దేశం లౌకికత్వముకు గొడ్డలి పెట్టుగా బీజేపీ మారుతుందన్నారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంను మార్చాలని చూస్తుందన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకులు ఆర్. వెంకట్రాములు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామ రెడ్డి ప్రసంగించారు. ఈ మహాసభలకు అంజిలయ్య గౌడ్ అధ్యక్షత వహించగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, బాల్‌రాం, పుంజనూర్ ఆంజనేయులు పాల్గొన్నారు .అంతకు ముందు మహాసభల ప్రారంభం సూచికగా సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు మహేష్ కుమార్ గౌడ్ అరుణ పతాకావిష్కరణ చేశారు. ప్రజా నాట్య మండలి కళాకారులు హన్మంతు, లాలు శ్రమజీవుల పాటలు ఆలపించారు.





ముగిసిన బతుకమ్మ సంబురాలు

నవ తెలంగాణ- ఊట్కూర్

బతుకమ్మ సంబురాలలో భాగంగా చివరి రోజు గురువారం రాత్రి మండలలోని ఆయా గ్రామాలలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగానే ఊట్కూర్‌లోని పాతపేట వీధిలో ఘనంగా బతుకమ్మ సంబురాలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యగ్నేశ్వర్ రెడ్డిలను విధి ప్రజలు , మహిళలు శాలువాతో ఘన ంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ మల్లేపల్లి అశోక్ , ముద్దం రాము. ఎం. వెంకటప్ప, బాల్ రాం తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - క్రిష్ణా

మండలంలోని కున్సీ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామ దేవత మారెమ్మ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా మహిళలు పెద్ద ఎత్తున బతు కమ్మ ఆడిపా డారు. పిల్లలు పెద్దలు అడిపాడి సందడి చేశారు. సద్దుల బతుకమ్మను వైభవంగా నిర్వహి ంచారు. మహి ళలంతా తీరొక్క పువ్వులతో బతుక మ్మను పేర్చి ఆలయం దగ్గర ఆట పాటలతో సద్దుల బతుకమ్మను నిర్వహి ంచారు. గ్రామస్తులు బహు మతులు అంద జేశారు. మాజీ సర్పంచ్ సోమశేఖర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ రామ చందర్, నల్లే నరసప్ప, పల్లె సురేష్, శరణ్ గౌడ్ ,శరనప్ప, బాల రాజు మహాదేవ్, శివప్ప, ఆంజ నేయులు, నారాయణ సిద్రం, సాయిబణ్ణ, భీమ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రైతుల రుణలనుమాఫీ చేయాలి : ఏఐపీకేఎస్



నవతెలంగాణ - నారాయణపేట

అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నారాయణపేట మండల కార్యవర్గ సమావేశం నారాయణపేట భగత్ సింగ్ భవన్లో ఏఐపీకేఎస్ మండల అధ్యక్షులు బీ. నారాయణ అధ్యక్షతన నిర్వహి ంచారు. ఈ సమావేశానికి అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీ.యాదగిరి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతుల రుణమాఫీ రెండు లక్షల వరకు దాదాపు 42 లక్షల మంది రైతులకు రావాల్సి ఉండగా ప్రభుత్వం విధిం చిన వివిధ నిబంధనల మూలంగా మూడు విడుతలుగా రుణమాఫీ చేసిందని, 22.37 లక్షల మంది రైతులకు మాత్రమే మిగిలిన రైతులకు ఎం దుకు రాలేదని ఆందోళనకు గురవుతూ వ్యవసాయ బ్యాంకు అధికారుల చుట్టూ తిరగడం రైతుల వంతై పోయిందన్నారు. వెంటనే పెండింగ్లో ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయాలన్నారు. రైతు భరోసా ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్న పెట్టుబడి సహాయం డబ్బులు రైతు ఖాతాలలో జమ చేయకపోవడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధిని ప్రదర్శి స్తుందన్నారు. రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సహనాన్ని పరీక్షిస్తే తగిన సమయంలో వాత పెడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐపీకేఎస్ మండల కార్యదర్శి ఏ. బాలకృష్ణ, మండల నాయకులు ఎం.సుభాష్, ఎన్. అంజి, కే. వెంకటయ్య, ఎం. హనుమంతు, జి. కనకప్ప, కే. కృష్ణ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీఎంపీ నాయకుల చొరవతో .. హెచ్‌ఈఎస్ కార్మికులకు వేతనాల చెల్లింపు



నవతెలంగాణ- బిజినపల్లి

మండలంలోని వట్టెం గ్రామంలోని హెచ్‌ఈఎస్ కంపెనీలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు చెల్లించడం లేదని బీఎంపీ నాయకులు వట్టెం రిజర్వాయర్ కోసం గత 7, 8సంవత్సరాల నుంచి పనిచేస్తున్న కార్మికులలో 132 మంది కార్మికులను రాత్రికి రాత్రే తీసివేయడంతో వీరందరూ ఆందోళన చెందడంతో ఈ విషయం బహుజన్ ముక్తి పార్టీ నాయకులకు తెలియడంతో వీరి సమస్యలను తెలుసుకొని బీఎంపీ పార్లమెంట్ ఇంచార్జ్ గడ్డం విజయ్ ఆధ్వర్యంలో హెచ్‌ఈఎస్ కంపెనీ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బహుజన్ ముక్తి పార్టీ పార్లమెంట్ ఇన్‌చార్జ్ గడ్డం విజయ్ మాట్లా డుతూ ఎలాంటి ముందు మాట చెప్పకుండా హెచ్‌ఈఎస్ యాజమాన్యం ఇన్ని సంవత్సరాల నుంచి పనిచేయించుకొని ముందుగా ఎలాంటి సమా చారం ఇవ్వకుండా కార్మికులను పనిలో నుంచి తీసివేస్తూ రెండు నెలల జీతాలు , బోనస్ ఇవ్వ కుండా పనిలో నుంచి కార్మికులలను రోడ్డు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల జీతం బోనస్ తో పాటు అధనంగా రెండు నెలల ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2గంటల పాటు ఆఫీసు ముందు ధర్నాకు దిగడంతో దిగి వచ్చిన హెచ్‌ఈఎస్ కంపెనీ ఎండీ సురేష్ అందరికీ రెండు రోజుల్లో జీతాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. అను కున్న ప్రకారం రెండు రోజుల్లో జీతాలు ఇవ్వడంతో కార్మికులు సంతోషం పండుగకు వెళ్తూ బీఎంపీ నాయకులతో సంతోషం వ్యక్తం చేస్తూ జీతాలు వచ్చాయి .. బోనస్ మాత్రం దీపావళి పండుగకు వేస్తామని కంపెనీ వారు చెప్పారని, ఒకవేల బోనస్ వేయకుంటే మళ్లీ మీకు చెప్తామ న్నారు. ఈ సందర్భంగా వారు బీపీఎం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పీఎస్ సునంద ఆసుపత్రిని.. సందర్శించిన ఎంపీ డీకే అరుణ



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పీఎస్ సునంద మల్టి స్పెషాలిటి ఆసుపత్రిని శుక్రవారం పాలమూరు ఎంపీ డీకే అరుణ సందర్శించారు. నారాయణపేట లాంటి మారుమూల ప్రాంతంలో సరైన వైద్య సౌఖర్యాలు లేక ఆధునిక వైద్య వసతులు లేక పాలమూరు, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లే ప్రజలకోసం ఆధునిక హంగులతో అధునాతన వైద్య సౌఖర్యాలతో స్వంత భవనాన్ని నిర్మించి ఇక్కడి ప్రాంత ప్రజలకు వైద్యసేవలు కొనసాగిస్తున్న ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా. ప్రసాద్ శెట్టిని ఎంపీ అభినందించారు. డా.ప్రసాద్ శెట్టి సతీమణి డా.దీపికా శెట్టి లాంటి సామాజిక స్పృహ గల వ్యక్తులు మాతృభూమి సేవలో తరించడం చాలా గొప్ప విషయమని ఇలాంటి వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. సైకియాట్రిస్ట్ సేవలు అందుబాటులోకి తేవడం ద్వారా వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగురావు నామాజీ, రతంగ్ పాండు రెడ్డి, జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు ఉమేష్ గుప్త, రఘువీర్ యాదవ్, నరసన్ గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సత్య రఘుపాల్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆయుధ, వాహన పూజ



నవతెలంగాణ - నారాయణపేట

విజయదశమిని పురస్కరించుకుని నారాయణపేట పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఆర్ఐ నరసింహ ఆయుధ పూజ, ఎంటీఓ, ఆర్ఎస్ఐ శివశంకర్ వాహన పూజా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఐ నరసింహ మాట్లా డుతూ విజయదశమి సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను జరుపుకుంటారని పేర్కొన్నారు. చెడును పారదోలెందుకు పోలీస్ విభాగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజ లందరూ సుఖ సంతోషాలతో పండగను జరుపుకోవాలని తాము అనుకున్న పనులు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ లు, ఆర్మ్డు రిజర్వు పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



నవ తెలంగాణ - క్రిష్ణా

క్రిష్ణా మండలంలోని కున్సీ గ్రామంలో శుక్రవారం నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో దుర్గాదేవి పూజ, చండీయాగాలను పండితులూ మహేష్ మంత్రో చరణలతో పూజారి శరణప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 21 దంప తుల ద్వారా వైభోగంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు , గ్రామ ప్రముఖులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ - పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా చౌడేశ్వరి దేవి తొగుటవీర క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో చౌడేశ్వరి దేవి ఆలయంలో నవరాత్రి ఉత్సవంలో భాగంగా 9వ శుక్రవారం రోజు హోమం, కుంకు మార్చన నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక మం లో సంఘం సభ్యులు బంధువులు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పా ల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. అన్న ప్రసాద వితరణ దాతలు శీళ్ళ రాములు ధర్మపత్ని శీళ్ళ అలివేలమ్మ(శ్రీ లక్ష్మీ నరసింహ ఎలక్ట్రికల్స్ స్వీట్స్ అండ్ బేకరీ) , తొగట వీర క్షత్రియ కుటుంబ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను చెల్లించాలి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ. వెంకటస్వామి శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేసే అతిథి అధ్యా పకులకు గత ఐదు నెలలుగా ప్రభుత్వం వేతనాలు విడుదల చేయలేదని, అధ్యాపకులకు వేతనాలు నెలనెలా చెల్లించకపోతే కుటుంబ పోషణ ఎలా సాగిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ అధ్యాపకులతో సమానంగా విద్యను అందిస్తున్నప్పటికీ వేతనాల చెల్లింపులో ఈ వివక్ష ఎందుకని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాల పెంచాలని, తమసొంత ఖర్చులతో క్షేత్ర స్థాయిలో గ్రామాలకు వెళ్లి విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రాధాన్యతను వివరించి విద్యార్థుల సంఖ్యను పెంచాలని అన్నారు . విద్యార్థులకు నిరంతరం విద్యాబుద్ధులను నేర్పిస్తూ ప్రభుత్వం జూనియర్ కళాశాలలో నిర్వహించే కార్యక్ర మాలలో భాగస్వామ్యం అవుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అతిథి అధ్యాపకులకు నెలకు 42 వేల వేతనం చెల్లిస్తానని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీ అమలు చేయడం లేదని పేర్కొన్నారు. సమాన పనికి సమాన వేతనాలు చెల్లించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఒక విద్యా సంవత్సరంలో అతిథి అధ్యాపకులకు 12 నెలల వేతనాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చిందని, ప్రస్తుతం కేవలం 8 నెలల వేతనాలు చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. వేతనాలు సైతం నెల నెల ఇస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చే అరకొర వేతనాలను కూడా పెండింగ్‌లో పెట్టి పండగ పూట కూడా వారి కుటుంబాలను పస్తులు ఉంచే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అతిథి అధ్యాపకులు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యల పరిష్కారం అవుతాయని భావించారని, సమయానికి వేతనాలు, ఉద్యోగ భద్రత లేక అదనపు పనిభారాలతో ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అతిథి అధ్యాపకుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించి, విద్యా సంవత్సరంలో 12 నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆ దిశగా అతిథి అధ్యాపకులు చేసే పోరాటాలకు సీఐటీయూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ఎస్ఐకి ఘన సన్మానం



నవతెలంగాణ - మల్దకల్

మల్దకల్ పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ నందికర్‌ను కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం అధ్యక్షులు పీ. వినోద్ కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం మండల్ కాంగ్రెస్ యువజన అధ్యక్ష అభ్యర్థి మాట్లాడుతూ సమాజంలో నేరాలను అరికటే విధానంలో పోలీస్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పోలీస్ వ్యవస్థ సమాజానికి ఎంతో అవసరమని ఆకాంక్షిస్తూ, ఎస్ఐని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, రంజిత్, సురేందర్, రాజు, కార్తీక్, శ్రీను, దిలీప్, కృష్ణ పర్, ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన పాదయాత్ర



నవతెలంగాణ - గట్టు

డాక్టర్ విజయ్‌కుమార్ పాదయాత్ర శుక్రవారం నాటికి గట్టు మండలంలోకి ప్రవేశించింది. ఆరగిద్ద గ్రామానికి చేరుకొని ఇటీవల వెలువ డిన డీఎస్సీ ఫలితాలలో గ్రామానికి చెందిన బాలకృష్ణ రెడ్డి ఎండీ ఉమర్ ఉపాధ్యాయ పోస్టులు సాధించిన సందర్భంగా గ్రామానిక వచ్చిన డాక్టర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్ర మంలోని రాజు, సాగర్ , వీరేష్, శ్రీధర్ , మధుసూదన్ రెడ్డి , యువ కులు పాల్గొన్నారు.

నూతన మొబైల్ షాప్ ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలం బల్గెర గ్రామంలో చంద్ నూతన ఏ వన్ మొబైల్ షాప్‌ను జోగులాంబ గద్వాల బీఆర్ఎస్ జిల్లా నాయకులు బాసు హనుమంతు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం షాపు యజమాని ఆయన్ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూర్ పాషా, సిద్దు, తిక్కన్న, మురళి గౌడ్, కాసిం, రాజు, వీర రెడ్డి, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

ధనలక్ష్మి అలంకారంలో అమ్మవారు



నవతెలంగాణ - మల్దకల్

మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు ధనలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పట్వారి ప్రహ్లాదరావు , ఆయన సతీమణి పద్మమ్మలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌కి శాలువా, సతీమణికి కుంకుమ పసుపు ఇచ్చి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈ నాగరాజ్ , పట్టణ అధ్యక్షులు బాదం శ్రీనివాసులు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ మనసాని నాగరాజు , ఆవోపా మండల అధ్యక్షులు నరారి వెంకటేశ్వర్లు , యువజన సంఘం అధ్యక్షులు నరహరి, ప్రవీణ్ కుమార్ , మహిళా అధ్యక్షురాలు ఇల్లూరి పద్మజ అశోక్ , ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పార్థీవ దేహానికి ..
నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - మల్దకల్



మండలంలోని గార్లపాడు గ్రామానికి చెందిన పెద్ద మునిరాముడు భార్య పద్మ అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గోవిందు, మాజీ ఉపసర్పంచ్, మల్దకల్ గార్లపాడు గ్రామానికి చేరుకొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుర్ర నాగన్న, మల్లికార్జున్ గౌడ్, గంగన్న, సుబ్బారావు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు రాజశేఖర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న కలెక్టర్



నవతెలంగాణ - అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శుక్రవారం జోగులాంబ గద్వాల కలెక్టర్ బీ.ఎం సంతోష్ కుటుంబ సమేతంగా దర్శించుకొని పట్టు వస్త్రాలను సమర్పించారు. వీరికి ఆలయ కార్యనిర్వ హణాధికారి పురేందర్ కుమార్, ఆల య అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వరాలయాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం తుంగభద్రా నది నందు తెప్పోత్సవ కార్యక్రమ ట్రైల్ రన్ నిర్వహించారు. నేడు సాయంత్రం తెప్పోత్సవ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రముఖ సినీ నటుడు టార్జాన్ ఆలయాలను సందర్శించారు.

సిద్ది ధాత్రి దేవి అలంకారంలో జోగులాంబ అమ్మవారు..

ఐదవ శక్తిపీఠం జోగులాంబ దేవి నవరాత్రి అలంకారాల్లో భాగంగా తొమ్మిదవ రోజు సిద్ధి ధాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాల్లో యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాలికలను వేధింపులకు గురిచేస్తే..
చట్టరీత్యా చర్యలు తప్పవు : కలెక్టర్



నవ తెలంగాణ - జోగులంబ గద్వాల

బాలికలను వేధింపులకు గురిచేస్తే.. చట్టరీత్యా చర్యలు తప్పవు అని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణపై కలెక్టర్ క్యాంపు ఆఫీస్‌లో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఏర్పాటు చేసిన పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల, బాలికలపై లైంగిక వేధింపులు చేయడం నాన్-బేలబుల్ నేరమని, చట్టరీత్యా కఠిన శిక్షలు అమలవుతాయని అన్నారు. బాలలపై ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని వేధింపులకు పాల్పడిన వారిపై తగిన శిక్షలు విధించబడతాయని అన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 ప్రకారం లైంగిక వేధింపులకు పాల్పడిన వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 24 ప్రకారం, 6-14 సంవత్సరాల పిల్లలను పని చేయించడం నిషేధం. 14-18 సంవత్సరాల పిల్లలను ప్రమాదకరమైన పనుల్లో నిమగ్నం చేయడం కూడా తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారికి 6 నెలల నుంచి 2 సంవత్సరాల జైలు శిక్ష, 50 వేల రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. 6-14 సంవత్సరాల పిల్లలందరికీ ప్రాథమిక విద్య అందించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 21(ఎ) ప్రకారం వారి హక్కు అని, పిల్లల ఉచిత నిర్బంధ విద్య హక్కు చట్టం 2009 ప్రకారం ఆ పిల్లల విద్యను నిర్దేశిత సమయానికి అందించడం తల్లిదండ్రుల బాధ్యత అని వివరించారు. ప్రాథమిక విద్య అందించడం ప్రభుత్వ కర్తవ్యమేకాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం.. 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న ఆడపిల్లల వివాహం, 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న మగపిల్లలు వివాహం చేసుకోవడం నేరమని అన్నారు. ఈ చట్టాన్ని ఉల్లంఘించిన వారికి 2 సంవత్సరాల జైలు శిక్ష లేదా 1 లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని అన్నారు. బాల్య వివాహానికి అనుమతి ఇచ్చిన, ప్రోత్సహించిన, నిర్వహించిన వారందరూ నేరస్తులుగా పరిగణించబడతారని పేర్కొన్నారు. 1956 మానవ అక్రమ రవాణా నిషేధక చట్టం ప్రకారం, మనుషులను అమ్మడం, కొనుగోలు చేయడం నిషేధించబడిందని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 23 ప్రకారం, బానిసత్వం, బలవంతపు భిక్షాటన, వ్యభిచారం కూడా నిషేధితమని అన్నారు. పిల్లల హక్కులు, మహిళల భద్రత, అత్యవసర పరిస్థితుల్లో సాయం పొందడానికి టోల్-ఫ్రీ నంబర్లు చైల్డ్ లైన్: 1098, ఈఆర్ఎస్ఎస్ 112, పోలీస్: 100, సఖి : 181 సంప్రదించాలన్నారు. బాలల హక్కులు రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని, ప్రతి కుటుంబం, సమాజం, కలిసి కృషి చేయాలని అన్నారు. ఈ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు ,డీడబ్ల్యూఓ కే.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

పండుగ ప్రోత్సాహకాలు అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

దసరా పండుగను పురస్కరించుకుని హమాలీలకు, స్వీపర్లకు బోనస్, దుస్తులు, ప్రోత్సాహక నగదును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మి నారాయణ శుక్రవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాటాడుతూ దసరా పండుగను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని పౌర సరఫరాల సంస్థ ప్రతి ఏటా ఎం.ఎల్.ఎస్. పాయింట్స్‌లో హమాలీలు, స్వీపర్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి బోనస్, దుస్తులు అందజేస్తున్నదని అన్నారు. జిల్లాలోని గద్వాల్, అలంపూర్, అయిజ, మనోపాడ్ ఎం.ఎల్.ఎస్ పాయింట్లలో విధులు నిర్వహిస్తున్న హమాలీలకు ఈ సంవత్సరం బోనస్ అందజేశారని తెలిపారు. ప్రతి హమాలీకి రూ. 6500/- ప్రోత్సాహక నగదు, స్వీట్ బాక్స్ బదులుగా రూ. 800/- నగదు, రెండు జతల యూనిఫాం బట్టలు, కుట్టు ఖర్చుల కోసం రూ. 1300/- పంపిణీ చేశారు. అదనంగా స్వీపర్లకు కూడా ఇదే విధంగా ప్రోత్సాహకాలు అందించారు. ప్రతి స్వీపర్‌కు రెండు జతల యూనిఫాం బట్టలు, రెండు బ్లౌజుల కుట్టు ఖర్చుల కోసం (ప్రతి బ్లౌజుకు రూ. 100/- చొప్పున) నగదు అందజేశారు. స్వీపర్లకు కూడా హమాలీలతో సమా నంగా రూ. 6500/- ప్రోత్సాహక నగదు, స్వీట్ బాక్స్ బదులుగా రూ.800/- నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, హమలిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలు : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లకు ఫోటోగ్రఫీ , షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహి స్తున్నట్లు ఎస్పీ టి.శ్రీనివాస రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21 న వారోత్సవాలు నిర్వహించబడుతాయని, ఈ పోటీలకు విద్యార్థులతో పాటు, యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఉత్సహంగ పాల్గొనాలని కోరారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీ వల కాలంలో తీసిన (3) ఫోటోలు , తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 X 8 సైజ్ ఫోటోలను పోలీస్ పీఆర్వోకు అందజేయాలని పేర్కొన్నారు. ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సాహికులు మాదకద్రవ్యాలు, ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ,ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు,సైబర్ నేరాలు ఈవ్‌టీజింగ్,ర్యాగింగ్, మత్తు పదార్థాల సేవించడం వాటి అనర్థాలు పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుంచి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాలని పేర్కొన్నారు. నెల 20 వ తారీఖు లోపు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పీఆర్‌ఓ సెక్షన్‌లో ఇవ్వాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు సెల్. 8712661828 నెంబర్ ద్వారా పీఆర్‌ఓను సంప్రదించాలని కోరారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు శ్రమించి తమ అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీల్లో విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని మిషన్ భగీరథ కార్మికుల ధర్నా



నవతెలంగాణ - ధరూర్

గత ఐదు నెలలుగా తమకు వేతనాలు చెల్లించకపోవడాన్ని నిరసిస్తూ మిషన్ భగీరథ కార్మికులు మండల పరిధిలో (రేవులపల్లి 70 ఎం ఎల్ డీ ప్రధాన నీటిశుద్ధి కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లా డుతూ తమకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు చెల్లించాలని అడిగితే తమపై ఉన్నతాధికారులు దౌర్జన్యాలకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టం ఉంటే పనిచేయండి.. లేకపోతే వెళ్లిపోవాలని సూచిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఐదు నెలలుగా బోనస్‌లు సైతం ఇవ్వడంలేదని వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలు చెల్లించాలని కోరారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఇందువాసిలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సీఆర్పీఎఫ్ సభ్యులు,ఆశా వర్కర్స్ అంగన్ వాడీ కార్యకర్తలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఆడపిల్లలకు సమాజంలో అందరికి సమానంగా హక్కులు కల్పిస్తాం అని భరోసా చచ్చారు .అదే విధంగా టీ ఏ ఎస్ ఎస్ కమిటీ వారితో కేక్ కటింగ్ చేయించారు. కమిటీ టీం లీడర్స్ మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ఎదగాలని ప్రతి ఒక్కరూ కూడా సమాజంలో సామాజిక బాధ్యతతో ఆడపిల్లను ఎదగనివ్వాలని సూచించారు. వారి హక్కులను సమా నంగా కల్పించాలని అన్నారు. ఆడపిల్లలు అన్ని రంగాలు ఎదగాలి వారిని చదవనివ్వాలి ఆడపిల్లలు కూడా అందరితో సమానమని సమాజం నమ్మాలని అన్నారు. అలాగే పిల్లలను చిన్నవయసులో పెళ్లి చేసుకో కూడదని సూచించారు. ఆడపిల్లలకు చదువు ముఖ్యం అందరూ చదవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం వీ ఎఫ్ డిస్టిక్ కోఆర్డినేటర్ సాయికుమార్ , చైల్డ్ జిల్లా యూనియన్ సభ్యురాలు లక్ష్మీదేవి ఫౌండేషన్ వాలంటీర్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానిక పీజీ సెంటర్ (నది అగ్రహారం)గద్వాల , ఎంబీఏ కోర్సులలో ప్రవేశానికి మిగిలిన ఖాళీల భర్తీకి ఐసెట్ వారి ఆదేశాల మేరకు.. దర ఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐసెట్ అర్హత సాధించి, సీటు లభించనివారు 50 శాతం మార్కులతో డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈ నెల16 లోపు పీజీ సెంటర్ గద్వాల(నది అగ్రహారం)లో సంప్రదించాలని పేర్కొ న్నారు. ఖాళీగా ఉన్న సీట్ల వివరాలు ఈవిధంగా ఉన్నాయి. ఓసీ జేయింట్ ఒకటి, ఎస్సీ జేయింట్ ఒకటి, ఎస్సీ గర్ల్స్ ఒకటి, ఎస్టీ జేయింట్ -2, ఎస్టీ గర్ల్స్ ఒకటి, బీసీ జేయింట్ ఒకటి, బీసీ డీ గర్ల్స్ ఒకటి మొత్తం ఎనిమిది సీట్లు ఉన్నా యని తెలిపారు.అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - అలంపూర్

కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే విజయుడు శుక్రవారం అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ఐజ, రాజోలి, మండలాలకు చెందిన 136 మంది కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు 1కోటి 36 లక్షల 15వేల 776 రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెవెన్యూ శాఖ అధికారులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ..
రూ. 5 లక్షల చెక్కు అందజేత



నవతెలంగాణ - గట్టు

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని ఆలూరు గ్రామానికి చెందిన ఆంజనేయులు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. దీంతో విద్యుత్ ప్రమాద బీమా కింద రూ. 5 లక్షల చెక్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి బాధితకుటుంబ సభ్యుడైన ఆయన తండ్రి తిమ్మప్పకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, మాజీ ఎంపీటీసీ ఆనంద్ గౌడు, నాయకులు రామయ్య శెట్టి, మేస్త్రి తిమ్మప్ప, ఆంజనేయులు,కుమ్మరి రాము, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీల సామాజిక, ఆర్థిక,
కుల సర్వేకు సీఎం ఆదేశాలివ్వడంపై హర్షం

నవతెలంగాణ - ధరూర్



బీసీల సామాజిక, ఆర్థిక, కుల సర్వే తక్షణమే ప్రారంభించి 60 రోజులలో పూర్తి చేసి స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల టీపీసీసీ గద్వాల గద్వాల నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ధరూర్ రవి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. బీసీలకు రాజకీయంగా అవకాశం కల్పిస్తూ సామాజిక న్యాయం దిశగా పాలన కొనసా గిస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి బీసీ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఇంది రమ్మ పాలనను గుర్తు చేస్తూ ప్రజా పరిపాలన కొనసాగిస్తూ ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల సంపూర్ణ మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. బీసీ కులగణన తర్వాత జరిగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపాలన కొనసాగిస్తూ అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా ప్రజల్లోకి తీసుకువెళ్లి ముఖ్యమంత్రి, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ సరితమ్మ సూచనలకు అనుగుణంగా పథకాలను ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సైనికుల్లా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.